# మ్యానిఫెస్టోపై ప్రజల్లో చర్చ జరగాలి

- మంత్రి కొప్పుల ఈశ్వర్
- అంబారిపేట గ్రామానికి చెందిన దాదాపు 300 మంది మహిళలు, లింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



ధర్మపురి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్

ధర్మపురి/వెల్గటూర్, అక్టోబర్ 31: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపై గ్రామాల్లో విస్తృత చర్చ జరగాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. పట్టణంలోని కూనపులి కుల సంఘం మహిళలు, వెల్గటూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన మహిళలు దాదాపు 300 మంది మంగళవారం మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఏడు దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిందన్నారు. సరిపడా కరెంట్ లేక పడ్డ గోసను గుర్తుచేసుకోవాలన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం లక్ష్మి-తిరుపతి, ముల్కల్ల గంగారాం, నాయకులు కంది విష్ణుమూర్తి, గుండాడి రాజేశ్వర్‌రెడ్డి, చుక్క శంకర్‌రావు, జీరెడ్డి మహేందర్‌రెడ్డి, అన్ననేని శ్రీపతిరావు, అల్లంల శేఖర్, వెంకటేశ్, మామిడిపెల్లి గంగయ్య, ఎలుక నర్సయ్య, అల్లంల రాయమల్లు, తనుగుల అంజయ్య, దుర్గం కుమార్, అఖిల్, మం చినీల్ల కుమార్, జిట్టవేణి ఓదెలు, మోతె ప్రసాద్, శ్రీమంతుల మొగిలి, కట్ట శ్రీకాంతాచారి తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, అక్టోబర్ 31: లింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం పెగడపల్లి సహకార సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావు, మాజీ ఎంపీపీ కాశెట్టి సత్తయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు పూదరి వెంకన్న, నాయకులు ఆడెపు నర్సయ్య, ఉప్పుమల్ల కొమురయ్య, చెల్లోజి సత్యం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరగా, వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## తాగునీటి కటకటను తీర్చింది
# బీఆర్ఎస్ ప్రభుత్వమే



వెల్గటూర్: అంబారిపేటలో ఇంటింటా ప్రచారంలో మాట్లాడుతున్న ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత

వెల్గటూర్, అక్టోబర్ 31: ఆపత్కాలంలో అండగా ఉండే నాయకుడు, ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలుద్దాం అని, భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎల్ఎం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత కోరారు. ఈ మేరకు మంగళవారం ఎండపల్లి మండలం అంబారిపేటలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వలస నాయకులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అన్నివేళలా అందుబాటులో ఉండే నాయకుడు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం లక్ష్మి-తిరుపతి, ముల్కల్ల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు గుండాటి రాజేశ్వర్‌రెడ్డి, చుక్క శంకర్‌రావు, అల్లం దేవక్క, అల్లం శేఖర్, అల్లం రాయమల్లు, నర్సయ్య, దుర్గం శ్రీనివాస్, కుమార స్వామి, ఆరెల్లి మహేశ్, ఆరెల్లి బాబురాజ్, మల్లేశ్, ముంజల మంగ, మహిళలు పాల్గొన్నారు.

ధర్మపురి, అక్టోబర్ 31: పట్టణంలోని 8, 9వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు తదితరులున్నారు..

పెగడపల్లి, అక్టోబర్ 31: నామాపూర్, నందగిరి, నంచర్ల, బతికపల్లి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు కరుణాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ చిర్ర రజిత-రమణాకర్, విండో చైర్మన్ వేణుగోపాల్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, మండల అధికార ప్రతినిధి ఆనందం, నాయకులు సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, మోహన్‌రెడ్డి, కరుణాకర్‌రావు, రాజిరెడ్డి, ఆనందం, మల్లారెడ్డి, సురేందర్‌రావు, తిరుపతినాయక్, రాజశేఖర్, తిరుపతి, విజయ్‌యాదవ్, సాగర్, లోకేశ్‌యాదవ్, తిరుపతియాదవ్, పెద్ది సంతోష్, లక్ష్మీరాజం, ప్రభాకర్, శ్రీనివాస్, మహేశ్, ప్రసాద్, రాము, వినోద్, రాజు, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఈశ్వర్ కృషి వల్లే తొమ్మిదేళ్ల కాలంలో ధర్మపురి ఊహించని అభివృద్ధి సాధించిందని, తలాపున గోదావరి ఉన్నప్పటికీ కాంగ్రెస్ పాలనలో తాగునీటికి అరిగోసపడ్డామని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ కృషితో ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని అందిస్తూ తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం ధర్మపురిని, ప్రస్తుతం పోల్చుకొని చూడాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గొల్లపల్లి, అక్టోబర్ 31: లొత్తునూర్, బీబీరాజ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. గడపగడపకూ తిరుగుతూ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ శంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, మండల కన్వీనర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగారెడ్డి, నాయకులు కొండయ్య, రత్నయ్య, రాజు, తిరుపతి, వెంకటేశ్, రాకేశ్, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెగడపల్లి : నామాపూర్‌లో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్మపురి : పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గొల్లపల్లి: లొత్తునూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## మెదక్ ఎంపీపై దాడి
# దుర్మార్గమైన చర్య

- ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ములేకే దాడులు
- విలేకరుల సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, అక్టోబర్ 31 : మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని మంత్రి ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి దాడులను సహించేది లేదని హెచ్చరించారు. మంగళవారం మంత్రి ఈశ్వర్ ధర్మపురిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు దిగుతున్నారన్నారు. హత్యా రాజకీయాలు సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో దాడులకు ఆస్కారం లేదన్నారు. ప్రజలను ఒప్పించి, మెప్పించి ఓటు అభ్యర్థించాలని సూచించారు. దాడులకు పాల్పడి భయోత్పాతాన్ని సృష్టించడం ఎవరూ క్షమించరని చెప్పారు. తెలంగాణలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదని, శాంతియుతంగానే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రోత్సాహంతోనే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి జరిగిందన్నారు. ఘటన జరిగి 24 గంటలు గడిచినా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఖండించకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఘటనపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఆగడాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో నెత్తుడి మరకలు పూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నేతృత్వంలో శాంతియుత మార్గంలోనే తెలంగాణ సాధించుకున్న చరిత్రమనకున్నదన్నారు. ప్రజలంతా ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, నాయకులు శేఖర్, వెంకటేశ్వరావు, గుండయ్య, మురికి శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.

### నగదు పట్టివేత

ధర్మారం,అక్టోబర్ 31: ధర్మారం మండల కేంద్రం శివారు జక్కన్నపల్లి గ్రామం వద్ద మంగళవారం పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.2,03,500 నగదు స్వాధీనం చేసుకొని ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్‌కు అప్పగించినట్లు ధర్మారం ఎస్సై తనుగుల సత్యనారాయణ తెలిపారు.

### కొలుముల దామోదర్ యాదవ్‌కు సన్మానం



దామోదర్ యాదవ్ ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

ధర్మారం, అక్టోబర్ 31: తాను విదేశాల్లో ఉన్నా ఈ ప్రాంతంలో ఎంతో మంది నిరుపేదలకు తమ ఫౌండేషన్ ద్వారా సాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని కొత్తూరుకు చెందిన ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ అన్నారు. ఇటీవల కెనడా నుంచి వచ్చిన దామోదర్‌ను ఖిలా వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో యాదవ సంఘం, దామోదర్ ఫౌండేషన్ సభ్యులు, సేవలు పొందిన వారు గజమాల, గొంగడితో సన్మానించారు. తాను పంపించిన ఆర్థిక సాయం సమస్యలు తీరడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన హామీ చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగంటి తార కొండయ్య, ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు, సభ్యులు ఆవుల ఎల్లయ్య, దాడి సదయ్య, ఆవుల లత, ఆవుల మల్లయ్య, జంగ మహేందర్, మూల మల్లేశం, తమ్మడ వేణి అంజయ్య, పంబాల స్వామి, జెల్లా సంపత్, తండ్రి పెద్ద గంగన్న, నూతి మల్లయ్య పాల్గొన్నారు.